# పది తర్వాత ఏ హ్యాకింగ్ కోర్సులు?

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org





* పదో తరగతి తరువాత అందుబాటులో ఉన్న హ్యాకింగ్ కోర్సులను తెలపండి. అందించే సంస్థలేవి?

- బన్నూ

హ్యాకింగ్ మనదేశంలో చట్టబద్ధమైనది కాదు. చాలావరకూ సంస్థల్లో నేర్పించేది 'ఎథికల్ హ్యాకింగ్'. హ్యాకింగ్‌తో ఉన్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఎంతవరకూ నేర్పిస్తే మంచిదో దానివరకే బోధిస్తారు. ఇది స్వతహాగా ఒక నైపుణ్యం. అందుకే చాలా సంస్థలు దీనిని కోర్సుల రూపంలో అందిస్తున్నా.. దీనిలో రాణించడం నైపుణ్యంపైనే ఆధారపడి ఉంటుంది. మీకు హ్యాకింగ్ మీద ఇంకా అవగాహన కోసం సామాజిక మాధ్యమాల్లో వీడియోలను చూసి బ్లాగ్‌లను చదవండి. తరువాత మీకు ఒక స్పష్టత వస్తుంది. ఆ తరువాత ఎడ్‌ఎక్స్, కోర్స్‌ఎరా వంటి ఆన్‌లైన్ కోర్సుల్లో చేరి తక్కువ ఖర్చుతోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌ను పొందొచ్చు. అదనపు క్వాలిఫికేషన్‌లా కాకుండా ఒక హాబీలా నేర్చుకోవాలనుకుంటే ప్రభుత్వం అందించే ప్రభుత్వ పోర్టల్ స్వయంలో ఉచితంగానూ నేర్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్‌కీ దేశవ్యాప్తంగా గుర్తింపు ఉంది. బయటి ప్రైవేటు సంస్థల్లో చేరి డబ్బు వృథా చేసుకోకపోవడమే మేలు.

ఎస్క్యూఎల్‌తో ఏ ఉద్యోగాలు?

* బీకాం చేశాను. ఎస్క్యూఎల్ చేయాలనుకుంటున్నా. ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి?

- బి. సాకేత్

డేటాకు ఈ మధ్యకాలంలో చాలా ప్రాముఖ్యం ఏర్పడింది. స్మార్ట్‌ఫోన్లు, ఆప్‌ల ద్వారా లెక్కలేనంత డేటా రోజురోజుకీ పెరుగుతోంది. దీనివల్ల డేటాసైన్స్, సంబంధిత వృత్తులకు మంచి ఆదరణ పెరిగింది. ఈ డేటాను సరైన పద్ధతిలో వినియోగించడానికి కొన్ని కంప్యూటర్ భాషలను తయారు చేశారు. అలాంటి లాంగ్వేజే ఎస్క్యూఎల్. దీనికి మార్కెట్‌లో మంచి అవకాశాలున్నాయి. ఇందులో ప్రత్యేకంగా పీఎల్/ ఎస్క్యూఎల్ టూల్స్‌లో నైపుణ్యం ఉంటే కొలువుకు ఢోకా ఉండదు. ఎస్క్యూఎల్ నేర్చుకున్నవారు డేటా అడ్మినిస్ట్రేటర్, డేటాబేస్ డెవలపర్, డేటాబేస్ టెస్టర్ లాంటి ఉద్యోగాల్లో స్థిరపడొచ్చు.

www.freegurukul.org

https://t.me/helpfulinfo